నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

ఆదివారం 1 అక్టోబర్ 2023
SUNDAY OCTOBER 1, 2023 | SIDDIPET | పేజీలు : 12 PAGES



నంగునూరు మండలం నర్మెటలో ఆయిల్‌పామ్ కర్మాగారానికి భూమిపూజ చేస్తున్న మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేటలో సఖీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు, డీజీపీ అంజనీకుమార్

- సీఎస్ఆర్ నిధులతో భవనాల నిర్మాణం
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- సిద్దిపేట రూరల్ పీఎస్ ఆవరణలో సఖీ, భరోసా కేంద్రాలు ప్రారంభం
- హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

మధ్య పేజీల్లో..

## మహిళల రక్షణకు ప్రాధాన్యం

**విపత్కర పరిస్థితుల్లో ఉన్న** మహిళలకు భరోసా, సఖీ కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఎస్ఆర్ నిధులు రూ.1.18 కోట్లతో నిర్మించిన భరోసా, సఖీ కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేటలో ఆధునిక టెక్నాలజీతో భరోసా సెంటర్ నిర్మించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా పోలీస్‌శాఖ పనిచేస్తున్నదని చెప్పారు. ఈ కేంద్రాల్లో బాధిత మహిళలకు వ్యక్తిగత గోప్యతతో పాటు కౌన్సెలింగ్, న్యాయ సహాయంతో కూడిన రక్షణ లభిస్తుందని తెలిపారు. అఘాయిత్యాలు, లైంగిక వేధింపులు, దాడులకు గురైన చిన్నారులు, మహిళలకు సంరక్షణతో కూడిన భద్రత కల్పిస్తామన్నారు. బాధితులు ఎవరైనా సఖీ, భరోసా కేంద్రాలకు వచ్చి న్యాయం పొందాలని సూచించారు.

*– సిద్దిపేటరూరల్, సెప్టెంబర్ 30*

## పేదల కలల సౌధం

- భూంపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు సిద్ధం
- పైసా ఖర్చులేకుండా నిరుపేదలకు సొంతిల్లు
- సకల హంగులతో 165 ఇండ్ల నిర్మాణం
- నేడు ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు
- ఆనందం వ్యక్తం చేస్తున్న పేదలు

3



అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు

## పేదల సేవకే ఈ జీవితం అంకితం

- హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- ఎమ్మెల్యే వొడితెల
- ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు

7



పొట్లపల్లిలో అన్నదానంలో పాల్గొన్న హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్ సతీమణి షమిత

## ఆయిల్‌పామ్ రైతుకు

# సర్కారు ప్రోత్సాహం

### ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

- ఊరూరా రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి
- తెలంగాణలో 20లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యం
- పర్యావరణ సమతుల్యతకు ఆయిల్‌పామ్ తోటలు దోహదం
- రూ.300 కోట్లతో ఫ్యాక్టరీ పనులు ఏడాదిలో పూర్తిచేస్తాం
- ఫ్యాక్టరీలో అధునాతన సౌకర్యాలు, ఆయిల్‌తో పాటు రిఫైనరీ యంత్రం
- ఆయిల్‌పామ్ పిప్పితో కోళ్లు, పశువులకు దాణా, 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- నంగునూరు మండలం నర్మెటలో ఆయిల్‌పామ్ కర్మాగారానికి శంకుస్థాపన
- పెద్ద ఎత్తున హాజరైన రైతులు

మధ్య పేజీల్లో..

- ఈ పంట సాగుతో అధిక ఆదాయం... అంతర పంటలు సాగుచేసుకోవచ్చు
- సాగుకు మన నేలలు అనుకూలం
- ప్రపంచవ్యాప్తంగా బాగా డిమాండ్ ఉన్న పంట
- సాగుచేస్తే ప్రతినెలా ఆదాయం
- ఎకరాకు 12నుంచి 15 టన్నుల దిగుబడి

**ఆయిల్‌పామ్ రైతుకు ప్రభుత్వం సబ్సిడీలు,** ప్రోత్సాహకాలు, డ్రిప్ అందిస్తూ సాగును ప్రోత్సహిస్తున్నదని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. నంగునూరు మండలం నర్మెటలో ఆయిల్‌పామ్ కర్మాగారానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన భారీ సమావేశంలో మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ సాగుతో అన్నదాతల అధిక ఆదాయం పొందవచ్చన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆయిల్‌పామ్ పంటకు అధిక డిమాండ్ ఉందని, సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. నర్మెటలో నిర్మించే ఫ్యాక్టరీలో అధునాతన సౌకర్యాలు, క్రూడ్ ఆయిల్‌తో పాటు రిఫైనరీ యంత్రం ఉంటుందన్నారు. రూ.300 కోట్లతో నిర్మించే ఫ్యాక్టరీ పనులు ఏడాదిలోపు పూర్తిచేయిస్తామని తెలిపారు.

*– సిద్దిపేట అర్బన్/నంగునూరు, సెప్టెంబర్ 30*

**పంట సాగుకు మన నేలలు** అనుకూలంగా ఉన్నాయని, తెలంగాణలో 20లక్షల ఎకరాల్లో సాగు చేయాలని సీఎం కేసీఆర్ లక్ష్యం నిర్దేశించినట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. వరి, పత్తి పంటలతో ఎకరానికి రూ.25 వేల నుంచి రూ.30 వేల ఆదాయం వస్తే పామాయిల్‌తో రూ.లక్షా యాభై వేలు వస్తాయన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు అవగాహన సదస్సులు నిర్వహించి రైతులు సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు.



నర్మెటలో నిర్వహించిన సభకు హాజరైన మహిళా రైతులు